# పలకరించని ప్రకృతి

(కథానిక)

అటు కిటికీలోంచి ఆకాశంవేపు చూస్తూ కూచున్నాను. సముద్రుని ఆనందం ఏమిటో తెలీదు. ఆ అనిలకుమారుల వూపుకి పకపక నవ్వుతూ ఒడ్డున కొండరాళ్ళమీద విరుచుక పడుతున్నాడు. తిరిగి తిరిగి వెల్లున వెనక్కి చిందుతున్నాయ్. నీలి ఆకసంనించి నవ్వుతున్న నిశాపతి వెన్నెల్లో నీలంగా మెరుస్తూ అలలు.

వెనకనించి ఎవరో కళ్ళు మూశారు. నా ఏకాగ్రత భంగం కాలేదు. ఆ వేళ్ళసందుల్లోంచి ఋక్షకాంతి కనుపాపల్లో సూదుల్లా పడింది. వేళ్ళ మృదుత్వం, నున్నదనం, పరిమళం, వొయ్యారం—నా ఉమది తప్ప మరొకరిది కాదు. పేరు చెప్పాను. వెనకనించి చిరునవ్వు.

“అవును నువ్వే.”

తలతిప్పి వెనక్కి చూశాను. ఆ పాలశరీరం వెనక దూరంనించి నీలిరంగు దీపం కొంటెగా గీటింది.

లేచాను. స్నానంచేసిన తల వెంట్రుకలు పవనకుమారుల పాటలకి ఉమఫాలంమీద చిరునృత్యం చేస్తున్నాయి. రెండు జడల్ని రెండు చేతుల్లో పట్టుకొని క్రీగంటిచూపుతో అడిగింది:

“ఎలా వున్నాను?”

“అప్సరసలా”

“అప్సరసని చూశావా?”

“ఊఁ...కలల్లో”

నిజమే! ఉమ-నాది కానపుడు, ఉమకోసం తెగ కలలు కాచాను. కళ్ళల్లో కలలు కలగకపోతే బలవంతాన మధుర దృశ్యాలని జ్ఞప్తికి తెచ్చుకొనేవాడిని. తలగడలో అప్సరసని చిత్రించుకొనేవాడిని. నిద్ర ఉండేది కాదు. ఊహించే అందం, లావణ్యం, సౌందర్యం నాకు వాస్తవిక ప్రపంచంలో కనిపించదేమో అని భయపడేవాడిని. అదే బెంగగా మానసిక రోగానికి దారితీసింది.

ఇన్నిలక్షల గిల్టు బైండింగ్ పుస్తకాలని చదివిన మహా మేధావులైనా నా బాధని మిటిగేట్ చేయలేకపోయారు. ఉమ నన్ను అర్థం చేసుకొని, ఒక్క ముద్దు పెట్టుకొనేసరికి మామూలుగా లేచాను-రోగులు మంత్రజలం చల్లినట్టు.

నాడబ్బుచూసి ఉమ రాలేదు నా దగ్గరకు.

నా పేరు ప్రఖ్యాతుల్ని విని రాలేదు.

నన్ను చూసి, దూరంనించి కళ్ళు కలిపి, ప్రేమించి, పరీక్షించి, వూపిచూసి చివరికి పెనవేసుకొంది.

ఉమ సౌందర్యవతి, సుభాషిణి; అందం కోసం, ఒక్క సన్నని రాగానికిపడి చచ్చిపోతుంది. నాగరికతలో కొట్టుకచచ్చే మానవుని కృత్రిమసృష్టి అంటే ఆమెకి పడదు. ప్రకృతిని చూడమంటుంది. ఉగాదిని నిండు యవ్వనంతో ఆహ్వానించే వేపచెట్ల పూతే; నక్షత్రాలతో ముద్దులాడే రేరాజు శ్రావణి; తరీష తరంగాల మీద లాలిపాటలుపాడే మాతరిశ్వని మమత; ఇవి మానవుడు ఎలా చూడగలుగుతాడు-కృత్రిమత్వంలోంచి?

కాశ్మీర్ తీసుకువెళ్ళింది. జలుబు చేసినా మంచులో కూచోడం మానేదికాదు. మంచుమీద దాగుడుమూత లాడాలని హిమాలయ పర్వతాలమీద గంటలతరబడి వుండిపోయేది. ఆ కాశ్మీరీయుల్ని పిలిచి వాళ్ళపాటలు వింటూ, సరస్సులో ప్రతిబింబించే ప్రకృతిని చూస్తూ నిద్రాహారాలు మానేసేది.

తిరిగి వచ్చాం.

మళ్ళా నాగరికతా ప్రపంచానికి ఎందుకు లాక్కొచ్చావ్? అంది.

యన్. ఆర్. నంది

ఏం? అన్నాను.

ఈ మనుష్యులు, వీళ్ళ సభ్యత, కృత్రిమ సౌఖ్యం, పరిమిత పరిధి, స్వార్థం—నన్ను వెన్నులో పొడుస్తున్నాయ్. పోదాం.

ఎక్కడికో అర్థం కాలేదు.

తను ప్రకృతిని కావాలంటుంది. ప్రపంచమంతా ప్రకృతంటే-భేదం లేదూ అంటుంది. అడవిలోకి పోదాం అన్నా నొకసారి. ఊహుఁ అదీ వీలు కాదు-మనం మానవులమంది. ఐతే మరేమిటి?

చెప్పింది నవ్వుతూ! పలకరించే వృషదశ్వుడు; తన ముంగురులతో కొంటెపనులు చేసే మారుతుడు-ఎక్కడ తనకి స్వేచ్ఛగా దొరుకుతాడో అచ్చోటకి వెళ్ళిపోదామంది.

ఐతే విశాఖపట్నం వెళదా మన్నాను. లాభం లేదు. మనుషు లుంటారంది. మనుష్యులు లేనిచోట కొండ కవతల వుందామన్నాను. సరే వెళ్ళాం.

నాలుగు నెలలూ నాలుగు నిమిషాల్లా ఆ సముద్రం కేసీ, అలల కేసీ ఇసక కేసీ, ఉదయించే సూర్యచంద్రుల కేసీ, కొండమీది చిరుమబ్బుల కేసీ చూస్తూ గడిపేశాం.

స్నానం చేసి వచ్చినట్టుంది ఉమ - ఎంత అందంగా వుంది!

"నడు వెళ్దాం."

ఎక్కడికి ఎందుకు అని అడగలేదు. టార్చి లైటు గూడ పట్టుకోలేదు- ఆమెని అనుసరించాను.

చంద్రవంక-పొంగుతున్న సముద్రపు హోరు-మా కాళ్ళముందు విశ్వమంతా మోకరిల్లినట్టనిపించింది.

ఇసకలో ముందు పరిగెత్తాను. నా వెనక నన్ను పట్టుకోడానికి ఉమ పరిగెత్తుతోంది.

వెనకనించి ఆర్తనాదం వినిపించింది. చప్పున ఆగిపోయాను. వెనక్కి చూశాను. ఉమ కింద పడిపోయింది. వెనక్కి పరిగెత్తుకొచ్చి పట్టుకొన్నాను.

"కాలు బెణికింది."

కంఠం కౌగిలించుకొని ఫక్కున నవ్వింది. మోసపోయాను, ఎలా ఐతేనేం వెనక్కి రప్పించాను అన్నట్టు విజయగర్వంతో ఆ రెండు కళ్ళూ నవ్వాయి.

అప్పుడు చూశాను ఉమ కేసి. అబ్బ! శరీరం మీద బట్ట లేదు. నా సిల్కు లాండో బనియన్, సన్నటి షరాయి, అందులోంచి అల్లరిగా నవ్వుతున్న శరీరం-విల్లివిరిసే యౌవనం వక్షాల్లో, ఇంద్రధనస్సులు పెదవుల్లో, కాలాంజన రేఖలు కళ్ళల్లో, నుదుటమీద చిరుచెమట ముత్యాలు! కౌగిలించుకొన్నాను-గాఢంగా, నాహృదయంలోకి.

నవ్వుతో నన్ను విదిలించుకొంది.

"చిన్న పిల్లాడివా?"

"హుఁ, నీ కళ్ళల్లో"

నా చెక్కిళ్ళమీద చిటిక వేసింది. "మహా పెంకివాడవు సుమా!"

అవునన్నాయి కెరటాలు.

"మనింట్లో మనం యిలా వుండగలమా?"

"ఇలా అంటే ఈ బనియన్‌తో, షరాయితో అనేనా?"

"అమ్మావాళ్ళు చూస్తే ఏమనుకొంటారు?"

"ఆ ఏమనుకొంటారనే స్కాండల్ నించి తప్పించుకోడానికేగా పర్ణశాలలో కాపురం పెట్టాం!" నా పెదవుల్ని తాకుతూ నవ్వింది.

అప్పుడే నిద్రాదేవి ముంచుకొస్తోంది. ఉమ ఒళ్ళో వాలిపోయాను. పాటపాడింది-నాకు అర్థం కాని కాశ్మీర్ భాషలో. ఎలా నేర్చుకొందో ఆ పాటని. ఆ స్వరతంత్రువుల్లోకి చూస్తూ, నడుముని కౌగిలించుకొని నిద్రపోయాను.

ఆ మర్నాడు సముద్రంలో స్నానం చేస్తున్నాను, ఒడ్డున కూచొని రాగాలు తీస్తోంది ఉమ. ఆ రాగంలో అంది:

"నువ్వు తండ్రివి కాబోతున్నావ్"

ఏదో పాట అనుకొన్నాను. మగ కెరటం జెలసీతో ఒడ్డుకు తోసేసింది.

"నేను అర్థం గావడంలేదా? ముఖంలో కొత్త అందం, డోకులు..." తన శరీరం కేసి చూసుకొంది.

అర్థమయింది. ఆనందం పట్టలేక ఉమని సముద్రంలోకి లాగేశాను. నీట్లో ముద్దుల వర్షం కురిపించాను. ఆడ కెరటం ఉడుక్కుంది.

నాలో గర్వం మరీ హెచ్చిపోయింది.

పురుడుకి విజయవాడ వెళ్ళిపోదామన్నాను.

ఉమ మాట్లాడలేదు. ఇక్కడ కష్టంకదూ వద్దన్నాను. నవ్వింది.

"మనం ఈ పళంగా జంతువులమైపోతే?" అంది.

"మానవులకి లొంగిపోవాలి-వ్యక్తిత్వాన్ని స్వేచ్ఛని చంపుకొని."

"అవును నిజమే. పైకి మానవుడు డాబులు కొస్తాడు తనస్వతంత్ర జీవినని. కాని సృష్టిలో ప్రతిప్రాణి స్వేచ్ఛని, స్వాతంత్ర్యాన్ని హరించే మూర్ఖుడు, దుర్మార్గుడు, రాక్షసుడు మానవుడే."

"మానవుడికి స్వేచ్ఛమీద ప్రాక్టికల్ డిఫనిషన్ తెలీదు."

ఆ మర్నాడు ఉమని వీలైనంత పువ్వులా చూసుకొన్నాను. ఇసకలో, నీళ్ళలో గెంతుతుంటే వద్దని వారించాను. ఉమ నవ్వుకొంది.

ఇక పర్ణశాలకి చేరుకోవాలని లేచాం. కొంత దూరం మాట్లాడుకుంటూ వచ్చాం.

ఏదో పెద్ద శబ్దం వినిపించింది. ఉమ హడలి నా భుజాల్ని కౌగిలించుకొంది. నాకూ భయం వేసింది కాని, మగవాణ్ణి! ధైర్యంగా ముందుకు వెళ్ళాను.

ఒడ్డుమీద యిద్దరు ఆడవాళ్ళు చిన్నపిల్లలు యిద్దరు గొల్లున ఏడుస్తున్నారు. ఉరుకున పరుగెత్తాను. ఏమిటన్నాను.

చెప్పారు ఏడుస్తూ, తల బాదుకొంటూ.

ఇంట్లో కష్టాలు పడలేక, తండ్రి తాగొచ్చి కొడుతున్న దెబ్బలకి ఓర్వలేక వాళ్ళతల్లి సముద్రంలో దూకేసిందని!

సముద్రుడు రౌద్రంగా కనిపించాడు. దూకడానికి తయారయ్యాను ఉమ చెయ్యిపట్టుకొంది. అప్రయత్నంగా ఆగిపోయాను.

ఇంతవరకు మాకు సుఖాన్ని, సౌఖ్యాన్ని, శాంతిని, ఆనందాన్ని యిచ్చి మాతోబాటు, మాలో ఓ స్నేహితునిలాగునవ్వుతూ, గెంతుతూవుండే సముద్రుడు ఈ పేదవాళ్ళపాలిట యమకింకరుడయ్యాడు. ఏడుపు, కోపం వచ్చాయి.

వాళ్లని ఓదార్చి యింటికి పంపించాను. మర్నాడు రెచ్చిపోయిన యుద్ధ సైనికులు ఒంటరి స్త్రీని చెరచి చంపి విడిచిపెట్టినట్టు, సముద్రుడు ఆ స్త్రీ శవాన్ని ఇసుకమీదికి విసిరేశాడు. అంత్యక్రియలు జరిగిపోయాయి.

అప్పటినించి వాళ్ళతో స్నేహమయింది నాకు.

కులానికి జాలర్లువాళ్లు. తండ్రి సముద్రంలో చేపలు పడతాడు ప్రభుత్వానికి తెలీకుండా దొంగతనంగా. ముగ్గురు కూతుర్లు - ఇద్దరు మగపిల్లలు. పెద్ద పిల్ల క్షయతో చచ్చిపోయింది. రెండో పిల్లమొగుడు సుఖరోగాలతో చచ్చిపోయాడు. మూడోపిల్లకి పెళ్ళి కాలేదు. ఈ పిల్లే నన్ను యెక్కువగా ఆకర్షించింది. చిరిగిపోయిన చీరకాదు, సంస్కారంలేని తలకాదు, కంపుకొట్టే శరీరంకాదు. ఆ పిల్లలోని స్త్రీ హృదయం నన్నుచూసి పక్కకి తప్పుకోవడం నవ్వులువిసరడం, చాటునించి తొంగిచూడడం-

ఉమకి చెప్పాను ఆ పిల్ల అమాయకత్వాన్ని. ఐతే తీసుకరమ్మంది యింట్లో పనీఅదీ చేస్తుందని. నాకు యిష్టంలేదు ఈ సూచన.

ఒకసారి వాళ్ళింటికి ఉమ వచ్చింది.

ఆ చిన్న గుడిశ, వలలు, వల్లోంచే సంగీతాన్ని వినిపించే పిల్లగాలులు, గాలుల్లో తేలిపోయే నీటితుంపరలు, ఆ చిన్న చేపలదోనెలు సూక్ష్మత్వంలోంచి మహత్వాన్ని సృష్టించుకొంటూ, పరవశమైపోతోంది.

"సాహిత్యపు వర్ణనలమీద నాకు నమ్మకం కలుగుతోంది"

నాకు నవ్వాగింది కాదు.

"ఆ కవులు వీళ్ళ హృదయాల్లోంచి, కళ్లల్లోంచి చూసి ఆ సాహిత్యాన్ని రచించలేదు. ఆ వాతావరణాన్ని కల్పించుకొని, అందులో తన అమాయక అనుభవాన్ని గొడవగా వర్ణిస్తారు."

ఉమకి కోపం వచ్చినట్టు ఆ గులాబీ పెదవులు చెప్పాయి. ముద్దు పెట్టుకోడానికి ముందుకి వంగాను. ముఖాన్ని తిప్పుకొంది.

అవతల తలుపు చాటునించి ఆ పిల్ల చూసినట్టుంది.

నా పరిచయాన్ని ఆధారంగా తీసుకొని ఆ జాలారతను నా దగ్గరనించి చాలా డబ్బులాగేశాడు. కాని ఆ డబ్బుగురించి నేనెప్పుడు ఆలోచించలేదే.

మర్నాడు ఆ గుడిశల మధ్యనించి వెడుతుంటే ఎవరో నన్ను ఆపారు.

"ఏదో పెద్దమనిషివని మర్యాదిస్తున్నాం గాని, లేకపోతే పక్కటెముకలు యిరగ్గొడుదును" అన్నాడు ఒక కండలుతిరిగిన యువకుడు.

నాకు ఆశ్చర్యం వేసింది. వాడెవడో నాకు తెలీదు. నన్నెందుకిలా ఆపి ప్రశ్నిస్తున్నాడు?

ఆ తర్వాత తెలిసింది వాడు ఆపిల్లని ప్రేమిస్తున్నట్టు.

ఆ అనుమానం గూడ నిజమైంది – ఆ పిల్ల విధవక్క: "రేపటినించి ఇక్కడికి రాబోకండి బాబు" అనడంతో.

కళ్ళనించి నీళ్ళు తిరిగినంత పనైంది. అసలు నేను అక్కడికి వెళ్ళడమెందుకు? ఏముంది? వెళ్ళి ఈ పరాభవాలని మీద వేసుకోడానికేనా?

పర్ణశాలకి తిరిగి వచ్చేశాను.

నా దిగులు చూసి ఉమ ఏమిటని అడిగింది. చెప్పాను. ఉమ మాటాడలేదు.

రాత్రి బాగా చీకటి పడిన తర్వాత ఉమ వీణ వాయిస్తోంది. ఈ సంగీతంలో నాకివాళేం మాధుర్యం కనిపించలేదు. ఈ సముద్రాన్ని, అలలని, కొండల్నీ, ఆకాశాన్ని, చంద్రుణ్ణీ, చీకటినీ, ఒంటరితనాన్నీ హృదయమంతటితోనూ ప్రేమిస్తూ వచ్చిన నాకు జీవితంలో మొట్టమొదటి సారిగా విరక్తీ, అసహ్యం, పుట్టుకొచ్చాయి. పేదరిక భారంలో కృంగిపోయిన ఆ పిల్ల కళ్ళల్లో నాకు మహాత్వం, భక్తీ, ప్రేమ కనిపించాయి. కాని ఆ వాతావరణంలో తిరిగి పెరిగే ప్రజామస్తిష్కంలో ఎలాంటి అనుమానాలు, ఆగ్రహాలు, అసూయలు ఆవిర్భవిస్తాయో అంతవరకు నాకు తెలీదు. నేను ప్రకృతి; ఉమ

# ఆంధ్రబాల మహాసభ

(ఆగస్టునెల 9, 10వ తేదీ [శని, ఆదివారముల] లో మదరాసులో ఆంధ్రబాల మహాసభ జరుగును)

ఈ సభకు మన విద్యాశాఖ మంత్రి గౌ॥ డాక్టరు మల్లవరపు వేంకట కృష్ణ రావుగారు అధ్యక్షత వహిస్తారు.

పిల్లల అభివృద్ధినికోరే పెద్దలుకూడా వచ్చి మాట్లాడుతారు.

సభలు జరిగే దినములలో సాయంత్రం పిల్లల వినోద ప్రదర్శనములు, నాటికలు, నృత్యములు ఉండును.

బాల వాఙ్మయము, పత్రికల ప్రదర్శనముకూడా ఏర్పాటు చేయబడుచున్నది.

ఈ సభకు ఇతర గ్రామములనుండి బాలసంఘ ప్రతినిధులు, ఇతర బాలలు రావచ్చును.

సభకు రాగోరు బాలలకు ఇక్కడ 8, 9, 10, 11 తేదీలలో ఉచిత వసతి భోజన సహుపాయములు చేయబడును. ఆ బాలలు ఏ తేదీని ఏ రైయినులో వచ్చుచున్నారో ముందుగా తెలియజేయవలెను. "బాలసంఘ" సేవాదళము (వాలంటీర్లు) వారిని స్టేషనులో కలుసుకొందురు.

ఇతర వివరములు కోరువారు ఈ దిగువ వారికి వ్రాయండి:

కార్యదర్శి, ఆంధ్ర బాలానంద సంఘము,

38, సల్లివన్ గార్డెన్ వీధి, మైలాపూరు, మద్రాసు-4.

నేను, ఒకరికోసం మరొకరం-అన్నంత భావం! కాని యిప్పుడవన్నీ ప్రయోగాత్మకాలయ్యాయి.

"ఏమిటో దీర్ఘాలోచన ప్రకాష్?"

ఉమ తల నిమురుతూ అంది. చెప్పాను నా మేధస్సులోని భావసంచలనాన్ని. ఉమకి అర్థం కాలేదని నాకు తెలుసు. అర్థమయ్యేటట్లు చెప్పాను. మనస్సులో ఓ నగ్నసత్యం గాఢంగా విడవకండా తిష్ఠవేసుకోడానికి సునిశితంగా విమర్శించుకొనే అనుభవం కాని చెప్పడాలు బోధలు కావు.

జాలారి వచ్చాడు! అర్ధరాత్రి ఏమిటోపని! అడిగాను. ఎదుట ఉమని చూసి జంకినా, తర్వాత ఖచ్చితంగా అడిగాడు వందరూపాయలు కావాలని. కారణ మడిగితే చెప్పడు. అయితే యివ్వనన్నాను.

ఇంతెత్తున లేచాడు. నా మొండితనాన్ని చూసి ఏదో అరచుకొంటూ పోయాడు. అవి ఆశీపులు కావు. తిట్లు! ఉమ గ్రహించలేక పోయిందిగాని గ్రహించివుంటే ఏమనేదో. వాడి కూతుర్ని చెరిచినట్లు మాటాడాడు. నాకు నవ్వొచ్చింది.

మర్నాడు జేబులో డబ్బు వేసుకొని వాడింటికి వెళ్ళాను. ఆ గుడిసెలో యెవరూ లేరు. ఆ పిల్ల తప్పించి. మాటాడడానికి సాహసం చాలిందికాదు. మామూలుగానే నన్ను చూసి తలుపు చాటుకి పోయింది.

"మీ నాన్న వున్నాడా?"

"లేడు."

ఎక్కడికి వెళ్ళాడో నాకు తెలుసు.

"రాత్రి మీ నాన్న మా ఇంటికివచ్చాడు."

"అవును" అవతలనించే సమాధానం.

"నీకు తెలుసా?"

"ఊఁ" అంటూ ఏడ్చింది.

ఆశ్చర్యంవేసి ఆ పిల్ల యెదురుగా వెళ్లాను. నన్ను చూసి మరీ ఏడ్చింది. రాత్రి అతను యింట్లో అందర్నీ చావబాదాడట. ఆ దెబ్బలు తినలేక ఆ విధవక్క ఎక్కడికో వెళ్ళిపోయింది, పిల్లలు గూడ ఎక్కడికి పోయారో తెలియడంది.

ఎందుకు వాళ్లని కొట్టాడనేది సమస్య కాదు. ఆ మనిషిలో నిష్కారణంగా ఉవ్వెత్తుగా లేచే కోపం; కోపంలో కలిసిపోయిన అనుమానం; అనుమానాన్ని ప్రేరేపించే అసూయ; ఎందుకో క్షణక్షణం లేస్తూ వుంటుంటాయి. ఆ మనిషే కాదు లోకంలో విషయాలని, సృష్టి సహజత్వాన్ని, ప్రకృతిని పరిశీలించలేని ప్రతివాడు అంతే! సముద్రంలో, కెరటాల్లో, వెన్నెల్లో, విశ్వగానంలో సంచరించే వ్యక్తి వాటిలోని సౌందర్యాన్ని, ఆనందాన్ని ఆస్వాదించలేకపోవడానికి కారణం అతని అజ్ఞానమా, మూర్ఖత్వమా? వీటికి కారణం ఏమిటి? వీటినించి స్వగృహాన్ని విచ్ఛిన్నంచేసే అభాగ్యజీవుల చరిత్రలు, కథలు నేర్పే గుణపాఠాలేమిటి? సంఘ విచ్ఛిత్తికి యిది సోపానం కాదూ? తీరికగా ఒక్కసారి అటు అలలు పాడే పాటలని, వెన్నెల నేర్పే సంగీతాన్ని, పవనుడు చెప్పే లేత మాటలని ఓర్పుతో వినగలిగే మేధావు లెందరు? గౌరవం, పేరు ప్రతిష్ఠ, డబ్బు, హోదా, సంసారం-యివే జీవితం! పేరుపేరునా పిలిచి చూపిస్తే గుండెల్లోని మీమీ మాటల్ని చెప్పగలరా?

ఆ పిల్లని చూసేసరికి జాలి, ప్రేమ!

రెండోపక్క రాక్షసుడుగా ప్రకృతి మధ్యలోనే మారిపోయిన ఆ పిల్ల తండ్రి!

ఈ ప్రకృతిలోనే పరవశమైపోయే నేనూ ఉమ!

ఏమిటి తేడా, అంతరం?

తెచ్చిన డబ్బంతా, ఆ పిల్ల చేతిలో పెట్టి వెనక్కి తిరిగాను. ఆ పిల్ల చేతులు వణికాయి, నడక సాగించాను.

నా వెనకనే వస్తోంది ఆ పిల్ల ఆ డబ్బు అక్కడే పారేసి!

ఏదేనా ఒక ప్రణాళిక అమలు జరక్కుండా చూడాలంటే
దానికి ఒకకమిటీ నియమిస్తే చాలు.